# క్రైమ్ కౌంటర్

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం

తెలుగు దినపత్రిక

సంపుటి : 02 సంచిక : 86 గురువారం 25-12-2025 పేజీలు : 4 వెల : 4/-

Website:- https://www.crimecounter.in/



క్రైమ్ కౌంటర్ News

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం

తెలంగాణ సూర్యాపేట్ జిల్లా తెలుగు దినపత్రికలో పనిచేయుటకు

రిపోర్టర్లు కావలెను

- జిల్లా బ్యూరోలు

- నియోజక వర్గ ఇన్చార్జీలు

Contact No: 98497 07349


## క్రైస్తవుల సంక్షేమానికి ప్రభుత్వం కృషిహో





క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి కల్వకుర్తి: –

కల్వకుర్తి, క్రైస్తవ సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. క్రిస్మస్ వేడుకలను పురస్కరించుకొని, బుధవారం కల్వకుర్తి పట్టణంలోని కేబీఎన్ ఫంక్షన్ హాల్ లోహోరాష్ట్ర ప్రభుత్వంహోక్రైస్తవులకు ప్రేమ విందు కార్యక్రమాన్ని నిర్వహించారు.కల్వకుర్తి ఎంబి వర్కంటిన్ మెమోరియల్ చర్చి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. అన్ని వర్గాల సంక్షేమం కోసం రేవంత్ రెడ్డి ప్రభుత్వం పనిచేస్తుందని క్రైస్తవుల సంక్షేమ పట్ల ప్రత్యేక దృష్టి సారించిందని అన్నారు. ఏసుక్రీస్తు శాంతి స్వరూపుడని, కరుణామయుడని కొనియాడారు. ఆయనను ఆదర్శంగా తీసుకొని.. ఆయన మార్గంలో నడవాలని సూచించారు. అనంతరం క్రిస్మస్ కేకును కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అంతకుముందు ఏసు ప్రభును కీర్తిస్తూ ప్రార్థనలు చేశారు. చిన్నారులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో బాలాజీ సింగ్, మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, విజయ్ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ రమాకాంత్ రెడ్డి, తహసిల్దార్ ఇబ్రహీం, మున్సిపల్ కమిషనర్ మహమూద్ షేక్, నిర్వాహకులు స్టీవెన్ సన్, జోహాన్న విల్సన్,హోరవి ,నందు, పాస్టర్స్ జేబి రాజు, జాన్ రామస్వామి, ప్రసాద్, తిమోతి, జయరాజు, తదితరులు పాల్గొన్నారు.

## నాగిళ్ల గ్రామం నూతన సర్పంచ్ ఉప సర్పంచ్ వాడు సభ్యులను సన్మానించిన...




తెలంగాణ రాష్ట్ర మాజీ మిషిన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ...

క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి రంగారెడ్డి జిల్లా మాడుగుల: – మాడ్గుల్ మండలం నాగిళ్ళ గ్రామంలో స్థానిక సంస్థల ఎన్నికలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి గెలుపొందిన పాలకూర్ల సంతోష రాజు గౌడ్ సర్పంచ్ ఉప సర్పంచ్ వాడు మెంబర్ సభ్యులకు.తెలంగాణ రాష్ట్ర మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ శాలువాతో ఘనంగా అభినందించారు జరిగింది అదేవిధంగా మిమ్మల్ని గెలిపించిన మీ గ్రామ ప్రజలకు గ్రామాన్ని మంచి పేరు తీసుకురావాలి మంచి సేవ కార్యక్రమలు తో ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండాలని సూచించారు

ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అంబాల జంగయ్య మాజీ సర్పంచ్ రమేష్ మార్కెట్ డైరెక్టర్ సుభాష్ సత్తయ్య మల్లయ్య చెన్నయ్య మహేష్ మల్లేష్ గోవర్ధన్ రాములు గ్రామ యువకులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు

## సీతారాంనగర్ తాండ గ్రామ నూతన సర్పంచ్ సరితా ని సన్మానించిన...



తెలంగాణ రాష్ట్రా ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి ...

క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి ఆమనగల్: – అమంగల్ మండలం:– సీతారాంనగర్ తాండ గ్రామ నూతన సర్పంచ్ సరితా గారిని మరియు వార్డు సభ్యులు అనిల్, లక్ష్మణ్, రోజా, జైపాల్, ను బాధ్యతలు తీసుకున్న సందర్భంగా గోలి శ్రీనివాస్ రెడ్డి వారిని సన్మానించడం జరిగింది..వారితో పాటు మాజీ ఎంపీటీసీ జంగయ్య ఉన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత కంటి వైద్య శిబిరం సేవలతో..



పేద ప్రజల కంటి ఆరోగ్యానికి భరోసాగా నిలుస్తున్న సుంకిరెడ్డి సేవలు ప్రశంసనీయం..

క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి రంగారెడ్డి జిల్లా: – నాల్గవ రోజు జనసంద్రమైన సుంకిరెడ్డి ఉచిత కంటి వైద్య శిభిరం..బుధవారం శిబిరాన్ని సందర్శించినమాడుగుల ఎంపీడీవో విజయలక్ష్మి మరియు ఎమ్మార్వో వినయ్ సాగర్.నాలుగు రోజులుగా ఉచిత కంటి వైద్య శిభిరానికి..దాదాపు 2200 మందికి పైగా హాజరవ్వగా. 1486 మందికి ఉచిత కంటి పరీక్షల నిర్వహణ, 950 మందికి పైగా ఉచిత కంటి అద్దాల పంపిణీ, 90 మంది పేషెంట్లు కంటి శుక్లాల ఆపరేషన్లకు ఎంపిక.ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ప్రముఖ వైద్య నిపుణులు శంకర నేత్రాలయ చెన్నై వారిచే నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిభిరాన్ని నాల్గవ రోజు సందర్శించినమాడుగుల ఎంపీడీవో విజయలక్ష్మి మరియు ఎమ్మార్వో వినయ్ సాగర్ మాట్లాడుతూ.మాడుగుల మండల కేంద్రంలో ఇంత పెద్ద ఎత్తున ఉచిత కంటి శస్త్ర చికిత్స శిబిరాన్ని



ఏర్పాటు చేసి ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల ప్రజలకు కంటి వైద్యం పై అవగాహన కల్పిస్తూ,పేద ప్రజలకు ఉచితంగా కంటి శస్త్ర చికిత్సలు చేస్తూ, ఉచితంగా అద్దాలు కూడా పంపిణీ చేస్తున్న ఐక్యత సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సేవ దృక్పథం నిజంగా ప్రశంసనీయం అని,వారి సేవలను మాడుగుల మండల ప్రతి ఒక్కరు విజయవంతంగా వినియగించుకోవాలని తెలుపుతూ, ఇంత మంది పేద ప్రజలకు సేవ చేస్తున్న సుంకిరెడ్డి ఇంకా గొప్ప కార్యక్రమాలతో ముందుకు సాగాలని తెలియజేశారు. బుధవారం క్యాంప్ నిర్వహణ గురించి ఐక్యత మాడుగుల ఇంచార్జ్ సూదిని జైపాల్ రెడ్డి మాట్లాడుతూ. సుంకిరెడ్డి ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరానికి ప్రజల నుండి వస్తున్న స్పందన సంతోషకరమని, నిరుపేదల కళ్లలో వెలుగులు నింపడమే లక్ష్యంగా సుంకిరెడ్డి ముందుకు వెళ్తున్నారని తెలుపుతూ.. బుధవారం శిబిరానికి దాదాపుగా 750 మందికి పైగా హాజరవ్వగా,506 మందికి ఉచిత కంటి పరీక్షలు నిర్వహించగా,300 పైగా ఉచిత కంటి అద్దాల పంపిణీ చేయడం జరిగిందని,30 మంది పేషెంట్లు కంటి శుక్లాల ఆపరేషన్లకు ఎంపికయ్యారని పేర్కొన్నారు,అదే విధంగా ఈ శిబిరం ఈ నెల 29 సోమవారం వరకు కొనసాగుతుందని అందరు కూడా సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో.ఐక్యత ఫౌండేషన్ సభ్యులు రచ్చ శ్రీరాములు, యాదయ్య, రఘు,రవి యాదవ్,శ్రీపతి, శేఖర్, శ్రీను, నాగిళ్ళ శివ, ఎరుకలి శివ, తదితరులు పాల్గొన్నారు.

## పదేళ్ల నుంచి ఎదురుచూపులు..

తెలంగాణ ప్రభుత్వం ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖలో 53 మంది అధికారులకు పదోన్నతులు కల్పిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. దాదాపు పదేళ్లుగా పదోన్నతుల కోసం ఎదురుచూస్తున్న ఈ అధికారులకు త్వరలోనే ప్రమోషన్లు దక్కనున్నాయి. డీసీలకు క్షేత్రస్థాయి తనిఖీ అధికారాలు కోల్పోతామనే కారణంతో కొందరు పదోన్నతులు వద్దని లేఖలు రాయడం వల్ల ఈ శాఖలో పదోన్నతులు ఆలస్యం అవుతూ వచ్చాయి. అయితే తాజాగా రేవంత్ సర్కార్ వీరికి పదోన్నతులు కల్పించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. తెలంగాణ ప్రభుత్వం .. 2025 చివర్లో పలు కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. దీనిలో భాగంగా తాజాగా మంగళవారం నాడు ప్రభుత్వం.. సీనియర్ ఐఏఎస్, ఐపీఎస్ అధికారులకు ప్రమోషన్ ఇస్తూ.. ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఇప్పుడీ జాబితాలోకి మరో శాఖ ఉద్యోగులు చేరారు. పదోన్నతుల కోసం ఆ ఉద్యోగులు సుమారు 10 ఏళ్లుగా ఎదురు చూస్తుండగా.. తాజాగా ప్రభుత్వం వారికి గుడ్‌న్యూస్ చెప్పింది. త్వరలోనే ప్రభుత్వం వారికి ప్రమోషన్లు ఇవ్వనుంది. రాష్ట్రంలో ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖలో పదోన్నతుల కోసం అధికారులు సుదీర్ఘకాలంగా ఎదురు చూస్తున్నారు. తాజాగా ప్రభుత్వం వారికి శుభవార్త చెప్పింది. డిపార్ట్‌మెంటల్ ప్రమోషన్ కమిటీ (డీపీసీ) సోమవారం నిర్వహించిన సమయంలో కీలక నిర్ణయం తీసుకుంది. ఈ శాఖలో మొత్తం 53 మంది అధికారులకు పదోన్నతులు కల్పిస్తూ నిర్ణయం తీసుకుంది. 23 మంది ఎక్సైజ్ సూపరింటెండెంట్లు, 14 మంది అసిస్టెంట్ కమిషనర్లు, 12 మంది డిప్యూటీ కమిషనర్లతో పాటుగా మరో ఇద్దరు చొప్పున అడిషనల్, జాయింట్ కమిషనర్లుగా పదోన్నతులు కల్పిస్తూ నిర్ణయం తీసుకున్నారు. దీనికి సంబంధించి ప్రభుత్వం ఒకటి, రెండు రోజుల్లో జీవో జారీ చేయనుంది. అయితే ఈ శాఖలో పదోన్నతులు ఆలస్యం కావడానికి ప్రధాన కారణం.. ఈ శాఖలో.. డీసీలకు మాత్రమే క్షేత్రస్థాయి తనిఖీలు చేసే అధికారం ఉంటుంది. పదోన్నతి పొంది పై స్థాయికి వెళితే తనిఖీలు చేసే అవకాశం కోల్పోతారు. అందుకే కొందరు ఉద్యోగులు.. చాలా ఏళ్ల నుంచి డీసీ, ఏసీలుగానే కొనసాగుతున్నారు. పైగా వీరిలో కొందరు డీసీలు తమకు ప్రమోషన్లు వద్దని లేఖలు రాయడం సంచలనంగా మారింది. ఓ ఉద్యోగి తనకు ప్రమోషన్ వద్దని.. తాను పనిచేస్తున్న జిల్లా నుంచి కదిలించొద్దంటూ ఉన్నతాధికారులకు లేఖ రాశారు. ఈ చర్యల వల్ల కిందిస్థాయిలోని సూపరింటెండెంట్లు, అసిస్టెంట్ సూపరింటెండెంట్లకు ఏళ్ల నుంచి పదోన్నతి దక్కడం లేదు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన తర్వాత ఎక్సైజ్ శాఖలో ఇంతవరకు పదోన్నతుల ప్రక్రియ చేపట్టలేదు. పదేళ్లకుపైగా అర్హులు ప్రమోషన్ల కోసం ఎదురు చూస్తూ వచ్చారు. గత ప్రభుత్వ హయాంలో ఈ శాఖలో ఒక్క అధికారి హోదా కూడా పెరగలేదు. ఈ క్రమంలో తాజాగా అధికారంలోకి వచ్చిన రేవంత్ సర్కార్.. ఈ శాఖ ఉద్యోగుల పదోన్నతులకు పచ్చజెండా ఊపింది. అనేక సార్లు డీపీసీ అధికారులు సమావేశమైనా ఎటూ తేల్చలేదు. ఆఖరికి ఎట్టకేలకు తాజాగా దీనిపై నిర్ణయం తీసుకోవడంతో.. పదోన్నతులకు ఆమోదం లభించినట్లు అయ్యింది.

## చేవెళ్ల బస్సు యాక్సిడెంట్ ఘటనలో బిగ్ ట్విస్ట్..



చేవెళ్ల సమీపంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో 19 మంది మృతికి డ్రైవర్ నిర్లక్ష్యంతో పాటు యజమాని మితిమీరిన లాభాపేక్ష కారణమని పోలీసులు తేల్చారు. అధిక లోడ్‌తో, రాంగ్ రూట్‌లో అతివేగంగా వెళ్లటానికి.. టిప్పర్ యజమాని లచ్చు నాయక్‌ను ప్రధాన నిందితుడిగా చేర్చారు. ఓవర్‌లోడ్ వాహనాలపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల సమీపంలోని మీర్జాగూడ సమీపంలో గత నవంబర్ 3న ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకున్న సంగతి తెలిసిందే. తాండూరు నుంచి హైదరాబాద్ వెళ్తున్న ఆర్టీసీ బస్సును కంకర లోడ్ టిప్పర్ ఢీకొట్టిన ఘటనలో మొత్తం 19 మంది ప్రాణాలు కోల్పోయారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘోర రోడ్డు ప్రమాద ఉదంతంలో పోలీసుల దర్యాప్తు కీలక మలుపు తిరిగింది. ఈ విషాదానికి కేవలం డ్రైవర్ నిర్లక్ష్యం మాత్రమే కారణం కాదని.. వాహన యజమాని మితిమీరిన లాభాపేక్షే ప్రధాన కారణమని పోలీసులు నిర్ధారించారు. దీంతో టిప్పర్ యజమాని లచ్చు నాయక్‌ను ఈ కేసులో ప్రధాన నిందితుడిగా (A1) చేరుస్తూ పోలీసులు ఎఫ్ఐఆర్‌ను సవరించారు. దర్యాప్తు వివరాల ప్రకారం.. ప్రమాద సమయంలో టిప్పర్ పరిమితికి మించిన లోడ్‌తో ఉంది. వాహనం బరువు ఎక్కువగా ఉండటం వల్ల వేగాన్ని నియంత్రించడం డ్రైవర్‌కు కష్టమైంది. దీనికి తోడు వాహనం రాంగ్ రూట్‌లో అతి వేగంగా ప్రయాణించడం ప్రమాద తీవ్రతను పెంచింది. ప్రమాదం జరిగిన సమయంలో డ్రైవర్ పక్కనే ఉన్న యజమాని లచ్చు నాయక్.. డ్రైవర్ ఆకాష్ కాంబ్లేను హెచ్చరించకపోగా, అధిక లోడుతో వాహనాన్ని నడపమని ప్రోత్సహించినట్లు పోలీసులు గుర్తించారు. నిబంధనలకు విరుద్ధంగా ఓవర్‌లోడ్‌తో వాహనాన్ని రోడ్డుపైకి అనుమతించడం క్రిమినల్ నిర్లక్ష్యం కిందకు వస్తుందని అధికారులు స్పష్టం చేశారు. సాధారణంగా ఇలాంటి ప్రమాదాల్లో డ్రైవర్లను మాత్రమే బాధ్యులను చేస్తారు. కానీ.. చేవెళ్ల పోలీసులు ఈ కేసులో వాహన యజమాని పాత్రను లోతుగా విశ్లేషించారు. అధిక లోడు వల్ల బ్రేకులు ఫెయిల్ అయ్యే అవకాశం ఉందని, వాహనం నియంత్రణ తప్పుతుందని తెలిసి కూడా అనుమతించినందుకు లచ్చు నాయక్‌పై కఠిన చర్యలకు సిద్ధమయ్యారు. ప్రస్తుతం లచ్చు నాయక్ కూడా అదే ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతుండటంతో అతను కోలుకున్న వెంటనే అరెస్టు చేసే అవకాశం ఉంది.ఈ ప్రమాదంలో 18 మంది అమాయక బస్సు ప్రయాణికులతో పాటు టిప్పర్ డ్రైవర్ కూడా మృతి చెందడం రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఈ ఘటన తర్వాత రవాణా శాఖ, పోలీస్ యంత్రాంగం ఓవర్‌లోడ్ వాహనాలపై నిఘా పెంచింది. కేవలం డ్రైవర్లనే కాకుండా.. యజమానులను కూడా బాధ్యులను చేయడం ద్వారా భవిష్యత్తులో ఇలాంటి ఘోర ప్రమాదాలను అరికట్టవచ్చని పోలీసులు భావిస్తున్నారు.

## విద్యార్థులకు అలర్ట్..

తెలంగాణ విద్యాశాఖ సంచలన నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో ఒక్క విద్యార్థి, ఉపాధ్యాయులు ఇద్దరూ లేని 1400కు పైగా పాఠశాలలను తాత్కాలికంగా మూసివేయాలని నిర్ణయించింది. దేశంలోనే జీరో పాఠశాలల్లో తెలంగాణ ముందుండటంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ మూసివేతతో యూడైస్ గణాంకాల్లో రాష్ట్ర పనితీరు మెరుగుపడుతుందని అధికారులు భావిస్తున్నారు. అయితే గ్రామస్థులు కోరితే ఆ పాఠశాలలను మళ్లీ తెరుస్తామని హామీ ఇచ్చారు. 2025-26 విద్యా సంవత్సరం నుంచే వీటిని తాత్కాలికంగా మూసి వేయనున్నారు. రాష్ట్రంలోని సుమారు 1,400లకు పైగా పాఠశాలలను తాత్కాలికంగా మూసివేయనున్నారు. మరి ప్రభుత్వం ఎందుకు ఈ నిర్ణయం తీసుకుంది అంటే.. ఇవన్నీ జీరో పాఠశాలలు, అంటే వీటిల్లో ఒక్క విద్యార్థి అలానే ఉపాధ్యాయులు ఇద్దరూ లేరు. దీంతో ప్రభుత్వం వీటిని తాత్కాలికంగా మూసి వేయాలని నిర్ణయించుకుంది. ఈ విద్యా సంవత్సరం (2025-26) నుంచి జీరో పాఠశాలలను తాత్కాలికంగా మూసివేయాలని పాఠశాల విద్యాశాఖ నిర్ణయించింది. ఈ పాఠశాలలను ఇకపై యూడైస్ గణాంకాల్లో చూపించరు. ప్రధాన కారణం.. జీరో పాఠశాలల విషయంలో తెలంగాణ దేశంలోనే ప్రథమ స్థానంలో ఉంది. తెలంగాణలో అత్యధికంగా 2,245 జీరో పాఠశాలలు ఉన్నాయి. అయితే వీటిల్లో 1,441 పాఠశాలల్లో విద్యార్థులు, టీచర్ల పోస్టులు రెండూ లేవు. మరో 600 స్కూళ్లలో విద్యార్థులు లేకపోయినా టీచర్ల పోస్టులు మాత్రం ఉన్నాయి. టీచర్లు, విద్యార్థులు రెండూ లేని 1,441 పాఠశాలలను ప్రస్తుతానికి మూసివేస్తారు.మిగిలిన 600 పాఠశాలలు, అలానే ఇతర శాఖల పరిధిలో ఉన్న మరో 200కు పైగా జీరో పాఠశాలలపై త్వరలోనే నిర్ణయం తీసుకోనున్నారు. అయితే ఆయా గ్రామస్థులు తమ పిల్లలను బడికి పంపిస్తామని కోరితే.. ఆ స్కూళ్లను వెంటనే తెరిచి టీచర్లను నియమిస్తామని విద్యాశాఖ అధికారి ఒకరు తెలిపారు.కేంద్ర విద్యాశాఖ.. ప్రతి విద్యా సంవత్సరం యూడైస్ (యూనిఫైడ్ డిస్ట్రిక్ట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ ఫర్ ఎడ్యుకేషన్) ద్వారా దేశవ్యాప్తంగా ఉన్న పాఠశాలల సమాచారాన్ని సేకరిస్తుంది. ఈ లెక్కల ఆధారంగానే.. రాష్ట్రాల వారీగా పాఠశాలల పనితీరు గ్రేడింగ్ సూచిక (గ్రా+×) ను ప్రకటిస్తుంది. ఇందుకోసం ఆయా రాష్ట్రాల్లో ఉన్న స్కూళ్ల సంఖ్య, ఉపాధ్యాయులు, విద్యార్థుల వివరాలతో పాటుగా.. జీరో పాఠశాలలు, విద్యార్థి-ఉపాధ్యాయులు నిష్పత్తి వంటి అనేక అంశాలను పరిగణనలోకి తీసుకొని పీజీఐ స్కోర్‌ను నిర్ణయిస్తారు. జీరో పాఠశాలలు ఎక్కువగా ఉంటే పీజీఐ స్కోర్ తగ్గుతుంది.దీన్ని దృష్టిలో ఉంచుకునే.. చాలా రాష్ట్రాలు జీరో స్కూళ్లను యూడైస్ గణాంకాల్లో చూపడం లేదు. ఉదాహరణకు, పశ్చిమ బెంగాల్‌లో 2024-25 యూడైస్ ప్రకారం 3,812 జీరో బడులు ఉన్నప్పటికీ, కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌కు సమర్పించిన నివేదికలో వాటి సంఖ్యను 1,571గా చూపింది. అయితే తెలంగాణలో కూడా జీరో స్కూళ్ల సంఖ్య ఎక్కువగా ఉండటంతో.. ఈ అంశంలో ఇతర రాష్ట్రాల విధానాన్ని అనుసరించాలని రాష్ట్ర విద్యా శాఖ నిర్ణయించింది.ఈ పాఠశాలలు ప్రస్తుతం పనిచేయడం లేదని (ఇన్ ఆపరేషనల్) చెప్పడమే సరైనదని అధికారులు అంటున్నారు. అయితే గ్రామస్తులు కోరితే.. ఈ స్కూళ్లను తిరిగి తెరుస్తామని.. గతంలో మారుమూల ప్రాంతాల్లో కూడా ప్రజల కోరిక మేరకు ప్రభుత్వం 200 వరకు కొత్త పాఠశాలలను ఏర్పాటు చేసిందని అధికారులు గుర్తు చేస్తున్నారు. ఈ నిర్ణయం వల్ల యూడైస్ గణాంకాల్లో తెలంగాణ పనితీరు మెరుగుపడుతుందని ఆశిస్తున్నారు.

# రూ.10 లక్షలు ప్రకటన



ఇటీవల జరిగిన ఎన్నికల్లో కొత్తగా గెలిచిన సర్పంచ్‌లకు.. సీఎం రేవంత్ గుడ్‌న్యూస్ చెప్పారు. ప్రతీ గ్రామ పంచాయతీకి రూ.10 లక్షలు ఇవ్వనున్నట్లు ప్రకటించారు. కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే నిధులకు అదనంగా ఈ నిధులను విడుదల చేయనున్నట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. సీఎం నిధి నుంచి గ్రామాల అభివృద్ధి కోసం నిధులను కేటాయించనున్నట్లు స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో గెలిచిన కొత్త సర్పంచ్‌లతో నారాయణపేట జిల్లా కోస్గిలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. వారికి అభినందనలు తెలియజేశారు. కొత్తగా ఎన్నికైన సర్పంచ్‌లను సన్మానించిన సీఎం రేవంత్.. గ్రామాల అభివృద్ధిపై కీలక వ్యాఖ్యలు చేశారు. కొత్త ఏడాదిలో గ్రామాలకు ప్రత్యేక అభివృద్ధి నిధులను రాష్ట్ర ప్రభుత్వం తరపు నుంచి మంజూరు చేస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.కేంద్ర, రాష్ట్ర ఆర్థిక సంఘాల నుంచి వచ్చే నిధులకు అదనంగా ప్రభుత్వం నుంచి నిధులు ఇవ్వనున్నట్లు సీఎం రేవంత్ తెలిపారు. పంచాయతీలకు సాధారణంగా అందే నిధులు కాకుండా.. ముఖ్యమంత్రి నిధి నుంచి స్పెషల్ డెవలప్‌మెంట్ నిధులను కేటాయిస్తామని ప్రకటించారు. అయితే చిన్న గ్రామాలకు ఒక్కొక్కదానికి రూ.5 లక్షలు.. పెద్ద పెద్ద గ్రామాలకు ఒక్కో దానికి రూ.10 లక్షలు ఇవ్వనున్నట్లు వెల్లడించారు. ఈ నిధులకు ఎంపీలు, ఎమ్మెల్యేలు, మంత్రులతో ఎలాంటి సంబంధం లేకుండా మంజూరు చేయనున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా కొత్తగా ఎన్నికైన సర్పంచ్‌లకు సీఎం కీలక సూచనలు చేశారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు గ్రామాల్లో మౌలిక సదుపాయాల కోసం ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని హితవు పలికారు. దీర్ఘకాలికంగా నెలకొన్న సమస్యలను పరిష్కించేందుకు ఈ ప్రత్యేక అభివృద్ధి నిధులను ఉపయోగించాలని పేర్కొన్నారు. గ్రామాలే భారతదేశానికి పునాదులు ఉన్నాయని మహాత్మా గాంధీ చెప్పారని గుర్తు చేసిన సీఎం రేవంత్.. గ్రామాలు డెవలప్ అయినపుడే దేశం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. పేదలకు సంక్షేమ పథకాలు అందినప్పుడే నిజమైన పాలన అందుబాటులోకి వస్తుందని వెల్లడించారు. ప్రతీ గ్రామం, తండాకు రోడ్లను వేస్తామని.. గ్రామ ప్రజల్లో నమ్మకాన్ని నిలబెట్టుకునేలా సర్పంచ్‌లు ప్రజా సేవలో నిమగ్నం కావాలని సూచించారు. కొత్తగా ఎన్నికైన సర్పంచ్‌లను పార్టీలు చూడకుండా గ్రామాలను అభివృద్ధి చేయాలని.. ఇతర పార్టీ నుంచి గెలిచారనే వివక్ష ఎక్కడా ఉండొద్దని తేల్చి చెప్పారు. చిన్న చిన్న విభేధాలు, సమస్యలు ఉంటే వాటన్నింటినీ పక్కన పెట్టి అభివృద్ధిపై దృష్టి పెట్టాలని తెలిపారు.


# 6 ఏళ్ల బాలుడి ప్రాణం తీసిన పెన్సిల్



స్కూల్‌లో పిల్లలు ఉపయోగించే పెన్సిల్.. ఆ చిన్నారి ప్రాణం తీసింది. జేబులో పెన్సిల్ పెట్టుకుని పరుగులు తీస్తున్న ఓ 6 ఏళ్ల బాలుడు.. ఒక్కసారిగా కిందపడ్డాడు. అప్పుడు జేబులో ఉన్న పెన్సిల్.. ఆ బాలుడి గొంతులోకి గుచ్చుకుంది. దీంతో రక్తం ధారలాగా కారిపోయింది. వెంటనే ఆ చిన్నారిని ఆస్పత్రికి తరలించినా ఎలాంటి ప్రయోజనం లేకపోయింది. అప్పటికే ఆ బాలుడు మృతి చెందినట్లు డాక్టర్లు ధృవీకరించారు. అది విని.. బాలుడి తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా విలపించారు. స్కూల్‌లో చేరినప్పుడు అక్షరాలు నేర్చుకునేందుకు పిల్లలకు పెన్సిల్ చేతికి ఇస్తారు. తప్పులు చేసినా దాన్ని రబ్బరుతో తొలగించి.. సరిగ్గా రాయాలని మొదట స్కూల్‌లో పెన్సిల్ ఇస్తారు. అక్షరాలు నేర్చుకున్న తర్వాత పెన్సిల్ తీసేసి.. పెన్ను ఇస్తారు. అలా మన విద్యను ప్రారంభించే పెన్సిల్.. ఒక పసి ప్రాణాన్ని తీసింది. చదువుకునేందుకు పాఠశాలకు వెళ్లిన తమ కుమారుడు.. విగతజీవిగా పడి.. తిరిగి ఇంటికి శవంగా రావడం.. ఆ తల్లిదండ్రులను నిశ్చేష్టులను చేసింది. ఆడుకుంటూ స్కూలుకు వెళ్లిన ఆ బాలుడు.. అచేతనంగా పడి ఉండటం చూసి.. కన్న పేగు తల్లడిల్లిపోయింది. ఖమ్మం జిల్లా కూసుమంచి మండలంలో జరిగిన విషాద సంఘటన ఇప్పుడు ప్రతీ ఒక్కరి హృదయాలను కదిలిస్తోంది.కూసుమంచి మండలంలోని నాయకన్ గూడెంలో ఉన్న ఒక ప్రైవేటు స్కూల్‌లో విహార్ అనే 6 ఏళ్ల బాలుడు యూకేజీ చదువుతున్నాడు. రోజూ లాగే బుధవారం రోజున కూడా స్కూలుకు వచ్చిన విహార్.. తోటి విద్యార్థులతో కలిసి ఆడుతూ పాడుతూ ఉన్నాడు. మధ్యాహ్నం లంచ్ బ్రేక్ సమయంలో.. టాయిలెట్‌కు వెళ్లిన విహార్.. తిరిగి క్లాస్‌రూంకు పరుగు పరుగున వచ్చాడు. అయితే ఆ సమయంలో తాను రాసుకునే పెన్సిల్‌ను బ్యాగులోనే పెట్టుకోకుండా.. జేబులో పెట్టుకుని టాయిలెట్‌కు వెళ్లాడు. అయితే టాయిలెట్ నుంచి క్లాస్‌రూంకు తిరిగి వచ్చే సమయంలో పరుగు తీస్తుండగా.. ఒక్కసారిగా అదుపు తప్పి పడ్డాడు. అప్పటికే జేబులో ఉన్న ఆ పెన్సిల్.. విహార్ గొంతులోకి దూసుకెళ్లింది. దీంతో తీవ్రంగా రక్తస్రావం అయింది. వెంటనే స్పందించిన ప్రైవేటు స్కూల్ యాజమాన్యం.. 108 అంబులెన్స్‌లో కూసుమంచి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కానీ అప్పటికే విహార్ మృతి చెందినట్లు డాక్టర్లు గుర్తించారు. విహార్ మృతితో.. అతడి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యుల రోదనలతో ఆ గ్రామంలో తీవ్ర విషాదఛాయలు అలముకున్నాయి.



# లవర్‌తో కలిసి డ్రగ్స్ అమ్ముతున్న మహిళా టెక్కీ




హైదరాబాద్‌లో డ్రగ్స్ ముఠా గుట్టు రట్టయింది. చిక్కడపల్లిలో నలుగురు సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు డ్రగ్స్ విక్రయిస్తూ పోలీసులకు చిక్కారు. వీరిలో అందులో ఒక మహిళా ఉద్యోగి, ఆమె లవర్ కూడా ఉండటం గమనార్హం. పోలీసులు వీరి వద్ద నుంచి లక్షల విలువైన MDMA, LSD, కుష్ వంటి డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నారు. ముఖ్యంగా యువత, సాఫ్ట్‌వేర్ ఉద్యోగులను లక్ష్యంగా చేసుకుని వీరు వ్యాపారం చేస్తున్నట్లు తేలింది. ఈ డ్రగ్స్ ఎక్కడి నుంచి వస్తున్నాయని పోలీసులు ఆరా తీస్తున్నారు. మాదక ద్రవ్యాల కట్టడి కోసం ప్రభుత్వాలు ఎన్ని చర్యలు తీసుకుంటున్నా ఫలితం లేకుండా పోతోంది. నిత్యం ఏదో చోట గంజాయి, డ్రగ్స్ అమ్మే వారు పట్టుబడుతూనే ఉన్నారు. ఆశ్చర్యకరమైన అంశం ఏంటంటే.. ఉన్నత విద్యావంతులు, మంచి ఉద్యోగాలు చేస్తున్న వారు డ్రగ్స్ వినియోగించడమే కాక.. అమ్మకాలు కొనసాగిస్తున్నారు. తాజాగా చిక్కడపల్లిలో మాదక ద్రవ్యాలు అమ్ముతున్న ముఠాను అదుపులోకి తీసుకున్నారు. వీరంతా సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు ఉండటం.. అందులో ఇద్దరూ ప్రేమికులు ఉండటం గమనార్హం.హైదరాబాద్ , చిక్కడపల్లిలో పోలీసులు ఒక డ్రగ్స్ ముఠాను పట్టుకున్నారు. వీరంతా సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు కావడం గమనార్హం. పోలీసులు ఈనలుగురు సాఫ్ట్‌వేర్ ఉద్యోగులను అరెస్ట్ చేశారు. వీరి దగ్గర నుంచి MDMA, LSD బాటిల్స్, OG కుష్ వంటి డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ సుమారు రూ. 4 లక్షలు ఉంటుందని అంచనా వేశారు. ఈ ముఠాలో ఒక మహిళా సాఫ్ట్‌వేర్ ఉద్యోగి కూడా ఉండటం కలకలం రేపింది. సదరు మహిళా టెక్కీ.. తన ప్రియుడితో కలిసి గత కొన్నాళ్లుగా డ్రగ్స్ అమ్ముతోందని పోలీసులు తెలిపారు. వీరు హైదరాబాద్‌లోని యువతను, ముఖ్యంగా సాఫ్ట్‌వేర్ ఉద్యోగులను, స్టూడెంట్లను టార్గెట్ చేసుకుని.. డ్రగ్స్ అమ్ముతున్నారని పోలీసులు తెలిపారు. అయితే ఈ గ్యాంగ్‌కి డ్రగ్స్ ఎక్కడి నుంచి వస్తున్నాయి, దీని వెనుక పెద్ద నెట్‌వర్క్ ఏమైనా ఉందా అని పోలీసులు విచారణ చేస్తున్నారు. అంతర్జాతీయ లింకులు కూడా ఉండవచ్చని అనుమానిస్తున్నారు. త్వరలోనే డిసెంబర్ 31, న్యూఇయర్ వేడుకలకు నగరం సిద్ధం అవుతోంది. ఈక్రమంలో పెద్ద ఎత్తున డ్రగ్స్ వినియోగం, విక్రయాలు జరుగుతాయని పోలీసులు భావిస్తున్నారు. ఇప్పటికే పబ్బులు, రెస్టారెంట్లు కఠిన హెచ్చరికలు జారీ చేశారు. నగరంలోకి డ్రగ్స్ రాకుండా.. కఠిన చర్యలు తీసుకుంటున్నారు.అయితే ప్రభుత్వాలు ఎన్ని కఠిన చర్యలు తీసుకున్నా.. నిత్యం డ్రగ్స్ పట్టుబడటం సంచలనంగా మారింది. తాజాగా సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు డ్రగ్స్ విక్రయిస్తూ పట్టుబడిన ఈ ఘటన నగరంలో డ్రగ్స్ వాడకం ఎంత పెరిగిందో తెలియజేస్తోంది.

# ఫిరాయింపు ఎమ్మెల్యేల వివాదం వేళ..



ఎమ్మెల్యే దానం నాగేందర్ కీలక వ్యాఖ్యలు చేశారు. తాను కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నానని స్పష్టం చేశారు. మిగిలిన ఎమ్మెల్యేల సంగతి తనకు తెలియదని వెల్లడించారు. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని తేల్చి చెప్పారు. గ్రేటర్ పరిధి మొత్తం ప్రచారం చేసి.. కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న పథకాలను ప్రచారం చేస్తానని ఈ సందర్భంగా దానం నాగేందర్ వ్యాఖ్యానించారు.తెలంగాణలో ఎమ్మెల్యేల ఫిరాయింపుల వ్యవహారం తీవ్ర రాజకీయ దుమారం రేపిన సంగతి తెలిసిందే. ఇటీవల ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లను స్పీకర్ కొట్టేసిన నేపథ్యంలో ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను కాంగ్రెస్‌లోనే ఉన్నట్లు తేల్చి చెప్పారు. రానున్న గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరఫున జీహెచ్ఎంసీ పరిధి అంతటా తిరిగి హస్తం పార్టీ తరఫున ప్రచారం చేస్తానని వెల్లడించారు. తాను ఏ పార్టీలో ఉంటే ఆ పార్టీదే విజయం అని స్పష్టం చేశారు. అదే తన స్పెషాలిటీ అని పేర్కొన్నారు.తాను కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నానని అయితే మిగతా ఫిరాయింపు ఎమ్మెల్యేలు ఎవరెవరు, ఏ పార్టీలో ఉన్నారో తనకు తెలియదని దానం నాగేందర్ వెల్లడించారు. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కాంగ్రెస్, ఎంఐఎం పార్టీలు కలిపి మొత్తం 300 డివిజన్లలో విజయం సాధిస్తాయని ధీమా వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపులపై స్పీకర్ విచారణ జరుపుతున్న వేళ.. తాను కాంగ్రెస్ పార్టీలోనే చెప్పడం ఆసక్తికరంగా మారింది. ఎమ్మెల్యేల ఫిరాయింపు ఆరోపణలపై ఇటీవల స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సంచలన నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. ఫిరాయింపు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్యేలు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, గూడెం మహిపాల్ రెడ్డి, తెల్లం వెంకట్రావు, ప్రకాష్ గౌడ్, అరికపూడి గాంధీలు పార్టీ ఫిరాయించినట్లు ఆధారాలు లేవంటూ.. ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లను స్పీకర్ కొట్టివేశారు. ఇక పోచారం శ్రీనివాస్‌రెడ్డి, కాలె యాదయ్య, సంజయ్ కుమార్‌ల ఫిరాయింపు ఆరోపణలపై స్పీకర్ తుది తీర్పు ఇవ్వాల్సి ఉండగా.. ఫిరాయింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న కడియం శ్రీహరి, దానం నాగేందర్‌లకు కూడా ఇప్పటికే స్పీకర్ నోటీసులు ఇచ్చారు.స్పీకర్ నోటీసులపై స్పందించిన కడియం శ్రీహరి.. తాను బీఆర్ఎస్ పార్టీలోనే ఉన్నట్లు స్పష్టం చేశారు. కానీ దానం నాగేందర్ మాత్రం ఇప్పటివరకు స్పీకర్‌కు ఎలాంటి వివరణ ఇవ్వకపోవడం గమనార్హం. ఇలాంటి తరుణంలో తాను కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నానని చెప్పడంతో.. ఆయన తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసే యోచనలో ఉన్నట్లు రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. అదే జరిగితే తెలంగాణలో మరో ఉపఎన్నిక రానుందనే ఊహాగానాలు వెలువడుతున్నాయి.

# రూ.500 ఫైన్‌కు రూ.6 లక్షలు పోగొట్టుకున్న వ్యక్తి



నకిలీ ట్రాఫిక్ చలాన్ వెబ్‌సైట్‌తో ఓ వ్యక్తి ఏకంగా రూ.6 లక్షలు పోగొట్టుకున్నాడు. ట్రాఫిక్ రూల్స్ ఉల్లంఘించినందుకు ఆ వ్యక్తి వాహనంపై రూ.500 ఫైన్ ఉండగా.. అది కట్టేందుకు ఓ లింక్ ఓపెన్ చేయడంతో.. ఖాతా మొత్తం ఖాళీ అయిపోయింది. దీంతో ఆ వ్యక్తి లబోదిబోమంటూ సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించాడు. నకిలీ వెబ్‌సైట్‌లు, లింక్‌లను ఓపెన్ చేసి డబ్బులు పోగొట్టుకోవద్దని పోలీసులు హితవు పలుకుతున్నారు. రోజురోజుకూ సైబర్ నేరగాళ్లు మితిమీరిపోతున్నారు. కొత్త కొత్త టెక్నిక్‌లతో అమాయకుల నుంచి డబ్బులు లాగేసుకుంటున్నారు. అకౌంట్లు ఖాళీ చేసి రూ.లక్షలు కొట్టేస్తున్నారు. రోజుకో రకమైన కొత్త మోసాలతో పైసలు కొల్లగొడుతున్నారు. తాజాగా ట్రాఫిక్ చలాన్ పేరుతో ఏకంగా రూ.6 లక్షలు కొట్టేయడం.. తీవ్ర సంచలనంగా మారింది. రోజుకో కొత్త పంథాలో.. అమాయకులను బురిడీ కొట్టించి.. వారి నుంచి సొంతం లాగేసుకుంటున్నారు. తాజాగా ఫేక్ ట్రాఫిక్ ఈ-చలానా లింక్‌లను పంపించి.. భారీ మొత్తంలో దోపిడీ చేసిన సంఘటన తీవ్ర భయాందోళనలకు గురి చేస్తోంది.మంగళవారం రోజున నకిలీ ట్రాఫిక్ చలాన్ లింక్‌ను ఓ వ్యక్తికి పంపించి.. సైబర్ కేటుగాళ్లు రూ.6 లక్షలు కొట్టేసినట్లు హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్ తెలిపారు. అయితే ఆ వ్యక్తికి వచ్చిన లింక్ ఓపెన్ చేయగా.. అది అచ్చం ట్రాఫిక్ చలాన్ వెబ్‌సైట్‌ను పోలి ఉందని పేర్కొన్నారు. దీంతో ఆ వ్యక్తి.. అదే నిజమైన పోర్టల్ అనుకుని.. డబ్బులు కట్టేందుకు ప్రయత్నించగా.. సైబర్ నేరానికి గురైనట్లు సజ్జనార్ వెల్లడించారు. ఆ ఫేక్ ట్రాఫిక్ చలాన్ లింక్ నుంచి తన వాహనం పేరు మీద ఉన్న రూ.500 ఫైన్ చెల్లించేందుకు ఆ వ్యక్తి ప్రయత్నించాడని.. అందులో భాగంగానే తన క్రెడిట్ కార్డు వివరాలు ఎంటర్ చేసినట్లు తెలిపారు. ఈ క్రమంలోనే ఆ వెంటనే సైబర్ నేరగాళ్లు.. ఇంటర్నేషనల్ ట్రాన్సాక్షన్ల ద్వారా అతడి క్రెడిట్ కార్డు నుంచి దాదాపు రూ.6 లక్షలు విత్‌డ్రా చేసినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా.. ఇలాంటి ఫేక్ ట్రాఫిక్ ఈ చలాన్ మెసేజ్‌ల పట్ల అలర్ట్‌గా ఉండాలని కమిషనర్ సజ్జనార్ ప్రజలను అప్రమత్తం చేశారు. మెసేజ్ రూపంలో వచ్చే లింక్‌ల ద్వారా ఎప్పుడూ ట్రాఫిక్ చలాన్లను చెల్లించొద్దని సూచించారు. ఎవరైనా, ఎప్పుడైనా ట్రాఫిక్ ఫైన్లు కట్టాలంటే.. ట్రాఫిక్ పోలీసులకు సంబంధించిన అఫీషియల్ వెబ్‌సైట్ http://echallan.parivahan.gov.in ను లేదా రాష్ట్ర ట్రాఫిక్ పోలీస్ వెబ్‌సైట్‌ను డైరెక్ట్‌గా ఓపెన్ చేసుకోవాలని తెలిపారు. ఒకవేళ ఎవరైనా సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని సజ్జనార్ హితవు పలికారు.

# చదువుతోపాటు అన్నీ నేర్పిస్తారు..



సాందీపని గురుకులం విద్యా సంవత్సరానికి గానూ నాలుగో తరగతి ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల చేసింది. కేంద్ర ప్రభుత్వ గుర్తింపుతో నడుస్తున్న ఈ గురుకులం, ప్రాచీన వేద విద్యతో పాటు అత్యాధునిక ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, రోబోటిక్స్ విద్యను అందించనుంది. విద్యార్థులకు విలువిద్య, గుర్రపుస్వారీ వంటి సంప్రదాయ కళల్లో శిక్షణ ఇస్తూనే.. వారిని స్వయం ఉపాధి దిశగా తీర్చిదిద్దడం ఈ సంస్థ ప్రధాన లక్ష్యం. ఒక కుటుంబం నుంచి ఒక్క విద్యార్థికి మాత్రమే ప్రవేశం కల్పిస్తూ.. రీఫండబుల్ డిపాజిట్ పద్ధతిలో అత్యుత్తమ వసతులతో కూడిన గురుకుల విద్యను ఈ సంస్థ అందిస్తోంది. ప్రాచీన భారతీయ విద్యా విధానాన్ని.. ఆధునిక టెక్నాలజీ పరిజ్ఞానంతో మేళవించి సరికొత్త విద్యా విప్లవానికి నాంది పలుకుతోంది సాందీపని గురుకులం . వికారాబాద్ జిల్లా తాండూరు మండలం జింగుర్తి గ్రామంలో ఉన్న ఈ గురుకులం.. 2026ఉ27 విద్యా సంవత్సరానికి గానూ నాలుగో తరగతి ప్రవేశాల కోసం నోటిఫికేషన్ విడుదల చేసింది. 2026 జనవరి 4వ తేదీన ఈ సాందీపని గురుకులంలో అడ్మిషన్ల కోసం ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నారు. కేంద్ర ప్రభుత్వ విద్యాశాఖ పరిధిలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఓపెన్ స్కూలింగ్‘ (ఎన్ఐఓఎస్) గుర్తింపుతో ఈ సంస్థ నడుస్తోంది. సాందీపని గురుకులంలో విద్యార్థులను కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం చేయకుండా.. బహుముఖ ప్రజ్ఞాశాలురుగా తీర్చిదిద్దుతున్నారు. ఇక్కడ వేద విద్య, వేదిక్ మ్యాథ్స్ వంటి ప్రాచీన అంశాలతో పాటు గుర్రపు స్వారీ, విలువిద్య, మల్లఖంబ, సంగీతం, చిత్రలేఖనం వంటి సంప్రదాయ కళల్లోనూ శిక్షణ ఇస్తారు. మరోవైపు.. మారుతున్న కాలానికి అనుగుణంగా కంప్యూటర్ సైన్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీతో పాటు అత్యాధునిక అంశాలైన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), రోబోటిక్ సైన్స్ వంటి వాటిలో కూడా నిష్ణాతులను చేస్తారు. ఈ గురుకులంలో ప్రవేశం పొందిన విద్యార్థులకు 12 సంవత్సరాల పాటు సంపూర్ణ గురుకుల విద్యను ఉచితంగా అందిస్తారు. విద్యతో పాటు ఉచిత హాస్టల్ వసతి కూడా ఉంటుంది. విద్యార్థులు భవిష్యత్తులో కేవలం ఉద్యోగాలు వెతుక్కునే వారుగా కాకుండా.. పది మందికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలనే లక్ష్యంతో ఈ విద్యా విధానాన్ని రూపొందించారు. తెలుగు, ఇంగ్లిష్, హిందీ, సంస్కృతం భాషల్లో విద్యార్థులకు సంపూర్ణ ప్రావీణ్యం కలిగించడం ఈ సాందీపని గురుకులం ప్రత్యేకత. ఈ గురుకులంలో ప్రవేశం పొందాలనుకునే వారు కొన్ని నిబంధనలను పాటించాల్సి ఉంటుంది. ఒక కుటుంబం నుంచి కేవలం ఒక విద్యార్థికి మాత్రమే ఈ సాందీపని గురుకులంలో ప్రవేశం కల్పిస్తారు. ప్రతీ సంవత్సరం రూ. 25 వేల రీఫండబుల్ డిపాజిట్ చెల్లించాల్సి ఉంటుంది. ఈ మొత్తాన్ని 12 ఏళ్ల విద్య పూర్తి అయిన తర్వాత తిరిగి ఇచ్చేస్తారు. ప్రవేశ పరీక్ష సమయంలో రూ. 500 పరీక్ష ఫీజును చెల్లించాలి. పుస్తకాలు, యూనిఫామ్ వంటి వ్యక్తిగత అవసరాలను తల్లిదండ్రులే సమకూర్చుకోవాల్సి ఉంటుంది. సాందీపని గురుకులంలో చేరాలని విద్యార్థులకు ఎంపిక విధానం ఉంటుంది. మొదట ప్రవేశ పరీక్ష నిర్వహిస్తారు. ఆ తర్వాత ఇంటర్వ్యూ, విద్యార్థుల ప్రతిభ ఆధారంగా తుది ఎంపిక ఉంటుంది. ఆసక్తి గల తల్లిదండ్రులు మరిన్ని వివరాల కోసం 9154795530 ఫోన్ నంబర్‌ను సంప్రదించవచ్చని స్కూలు యాజమాన్యం వెల్లడించింది. ఈ ఏడాదికి గానూ.. వచ్చే నెల 4వ తేదీన ఎంట్రన్స్ టెస్ట్ నిర్వహించనున్నారు.




# ఆర్సీబీ ప్లేయర్‌కు పోక్సో కోర్టులో షాక్..



రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) బౌలర్ యశ్ దయాల్ లైంగిక వేధింపుల కేసు నమోదైన విషయం తెలిసిందే. అయితే ఈ కేసులో ముందస్తు బెయిల్ ఇవ్వాలని యశ్ తరఫు న్యాయవాది జైపూర్ పోక్సో కోర్టులో పిటిషన్ వేశారు. ఈ పిటిషన్‌ను జైపూర్ పోక్సో కోర్టు తిరస్కరించింది. మైనర్‌పై అత్యాచారం ఆరోపణలున్న ఈ కేసు తీవ్రమైనదని.. అరెస్టు నుంచి స్టే ఇవ్వడానికి నిరాకరించింది. ఇదే కాకుండా గతంలో ఘజియాబాద్‌లోనూ ఇలాంటి కేసు ఎదుర్కొన్నాడు యశ్ దయాల్. కాగా, ఒకవేళ ఈ కేసులో నేరం రుజువైతే.. 10 ఏళ్ల జైలు లేదా జీవితఖైదు పడే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు పేస్ బౌలర్ యశ్ దయాల్ మరోసారి చిక్కుల్లో పడ్డాడు. లైంగిక వేధింపులపై దాఖలైన కేసులో ముందస్తు బెయిల్ పిటిషన్‌ను జైపూర్ పోక్సో కోర్టు బుధవారం (డిసెంబర్ 24) తిరస్కరించింది. పోక్సో కేసు అత్యంత తీవ్రమైనదని కోర్టు చెప్పింది. మైనర్‌కు సంబంధించిన విషయం కావడంతో ముందస్తు బెయిల్ మంజూరు చేయలేమని కోర్టు తేల్చి చెప్పింది. అతన్ని అరెస్ట్ చేయకుండా స్టే ఇవ్వడానికి కూడా పోక్సో కోర్టు నిరాకరించింది. అయితే ఈ కేసులో యశ్ దయాల్‌కు ముందస్తు బెయిల్ ఇవ్వాలని అతడి తరఫు న్యాయవాది పిటిషన్ వేయగా కోర్టు ఈ మేరకు స్పందించింది. బాధితురాలి ఫిర్యాదు ప్రకారం.. జైపూర్‌లో ఐపీఎల్ మ్యాచ్ సమయంలో యశ్ దయాల్‌ను కలిసింది ఓ బాలిక. తనకు క్రికెట్‌పై ఉన్న ఆసక్తి గురించి అతడితో చెప్పింది. అయితే దయాల్ తనకు గైడెన్స్ ఇస్తానని చెప్పి.. స్థానిక హోటల్‌కు ఆహ్వానించాడని.. తొలిసారి అత్యాచారం చేసింది కూడా అప్పుడేనని బాలిక ఫిర్యాదులో ఆరోపించింది. ఆ తర్వాత రెండు సంవత్సరాలు తనపై యశ్ దయాల్ అత్యాచారానికి పాల్పడుతున్నాడంటూ బాలిక పోలీసులకు ఫిర్యాదు ఇచ్చింది. ప్రస్తుతం బాలిక వయస్సు 18 సంవత్సరాలు అయినప్పటికీ తొలిసారి అత్యాచారానికి గురైనప్పుడు 17 ఏళ్లే కావడంతో పోలీసులు పోక్సో యాక్ట్ కింద కేసు నమోదు చేశారు. ఒకవేళ ఈ కేసులో నేరం రుజువైతే.. ఆర్సీబీ బౌలర్‌కు 10 సంవత్సరాలు లేదా జీవిత ఖైదు పడే అవకాశం ఉంది. కాగా, ఇదే కాకుండా గతంలో యశ్ దయాల్‌పై ఘజియాబాద్‌లో కూడా ఓ కేసు నమోదైంది. ఆరేళ్లుగా రిలేషన్‌షిప్‌లో ఉండి.. పెళ్లి చేసుకుంటానని నమ్మించి తనపై అత్యాచారానికి పాల్పడ్డాడని ఉజ్వల సింగ్ అనే యువతి ఆన్‌లైన్‌లో ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌కు ఫిర్యాదు చేసింది. అయితే ఈ కేసులో అలహాబాద్ హైకోర్టు యశ్ దయాల్‌ను అరెస్టు చేయకుండా ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసులో బాధితురాలికి కూడా కోర్టు నోటీసులు కూడా జారీ చేసింది. ప్రస్తుతం ఈ రెండు కేసులపై విచారణ కొనసాగుతోంది. ఘజియాబాద్‌లో కేసులో అతను అరెస్టు కాకుండా కోర్టు నుంచి ఊరట లభించింది. కానీ జైపూర్ కేసులో తాజాగా కోర్టు బెయిల్ నిరాకరించింది. కాగా, తనపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారంటూ యశ్ దయాల్ కూడా కౌంటర్ ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది. ఈ కేసుల్లో దర్యాప్తు పూర్తైన తర్వాత అసలు నిజయం బయటపడనుంది.

# 'నాకు ఆటకన్నా.. ఆటగాళ్లే ముఖ్యం'



యాషెస్ సిరీస్‌లో ఓటమితో పాటు ఆటగాళ్ల పార్టీల వివాదం నేపథ్యంలో ఇంగ్లండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ ఆటగాళ్ల మానసిక ఆరోగ్యంపై ఆందోళన వ్యక్తం చేశాడు. మీడియా, సోషల్ మీడియా విమర్శల మధ్య తన ఆటగాళ్లను రక్షించడమే తన ప్రధాన బాధ్యత అని, నాయకత్వ మద్దతు వారికి భరోసానిస్తుందని తెలిపాడు. ఈ పరిస్థితిని ఎలా ఎదుర్కోవాలో ఆలోచిస్తున్నానని చెప్పాడు. డిసెంబర్ 26 వ తేదీ నుంచి యాషెస్ సిరీస్‌ల నాలుగో టెస్టు ప్రారంభం అవుతోంది. యాషెస్ 2025–26 సిరీస్ చివరి రెండు టెస్టులకు ముందు ఇంగ్లండ్ జట్టు కెప్టెన్ బెన్ స్టోక్స్ భావోద్వేగ వ్యాఖ్యలు చేశాడు. వరుస ఓటములు, తీవ్ర విమర్శల నడుమ తన ఆటగాళ్ల మానసిక ఆరోగ్యమే తనకు అతిపెద్ద ఆందోళన అని స్పష్టం చేశాడు. మూడో టెస్టులో 82 పరుగుల తేడాతో ఓడిన ఇంగ్లండ్, యాషెస్ సిరీస్‌ను ఇప్పటికే కోల్పోయింది. ఈ ఓటమి తర్వాత జట్టుపై విమర్శలు మరింత తీవ్రతరం అయ్యాయి. దీనికి తోడు క్వీన్స్‌ల్యాండ్‌లోని నూసా రిసార్ట్‌లో ఆటగాళ్లు పార్టీలు చేసుకున్నారన్న మీడియా కథనాలు బయటకు రావడంతో వివాదం మరింత పెరిగింది. ఈ అంశంపై జట్టు డైరెక్టర్ రాబ్ కీ విచారణ చేస్తామని ప్రకటించిన నేపథ్యంలో, మెల్‌బోర్న్ క్రికెట్ గ్రౌండ్‌లో మీడియాతో మాట్లాడిన స్టోక్స్, తన పాత్రను స్పష్టంగా వివరించాడు. నాలుగో టెస్టు శుక్రవారం ప్రారంభం కానుంది. "ప్రస్తుతం చుట్టూ జరుగుతున్న వార్తలు, కథనాల మధ్య నా ప్రధాన ఆందోళన నా ఆటగాళ్ల గురించే. ఈ పరిస్థితిని నేను ఎలా హ్యాండిల్ చేస్తానన్నదే నాకు చాలా ముఖ్యం" అని స్టోక్స్ చెప్పాడు."డ్రెస్సింగ్‌రూమ్‌లో ఉన్న ప్రతి ఒక్కరి సంక్షేమం, ముఖ్యంగా కొందరు వ్యక్తుల మానసిక స్థితి ఇప్పుడు అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశం. ఇంగ్లండ్ కెప్టెన్‌గా నా ప్రధాన బాధ్యత నా ఆటగాళ్లను రక్షించడమే" అని స్టోక్స్ స్పష్టం చేశాడు. మానసిక ఆరోగ్య అంశాలపై గతంలోనే స్టోక్స్ బహిరంగంగా మాట్లాడిన విషయం తెలిసిందే. 2021లో స్వయంగా మానసిక ఒత్తిడిని ఎదుర్కొన్న స్టోక్స్, తన సంక్షేమంపై దృష్టి పెట్టేందుకు కొంతకాలం క్రికెట్‌కు దూరంగా కూడా ఉన్నాడు. "మీపై మీడియా మాత్రమే కాదు, సోషల్ మీడియా కూడా ఒకేసారి దాడి చేస్తుంటే అది ఎవరికైనా చాలా కఠినమైన పరిస్థితి. వ్యక్తిగతంగా అది చాలా కష్టమైన దశ. అలాంటి సమయంలో జట్టు నాయకత్వం నుంచి మద్దతు ఉందని తెలుసుకోవడం ఎంతో భరోసానిస్తుంది. ఆటగాళ్లకు ఆ మద్దతు ఇవ్వడమే నా పని" అని స్టోక్స్ చెప్పాడు.అయితే, ఇంగ్లండ్ క్రికెట్‌పై వచ్చిన సాధారణ విమర్శల కంటే సోషల్ మీడియాలో లీకైన వీడియోల ప్రభావం తనను ఎక్కువగా ఆందోళనకు గురిచేసిందని స్టోక్స్ పేర్కొన్నాడు. "సిరీస్‌లో 3ఉ 0తో వెనుకబడినప్పుడు, మీరు చేసే ప్రతి పని, చెప్పే ప్రతి మాట తీవ్రంగా పరిశీలనకు లోనవుతుంది. ఇది సహజమే. ఇంత పెద్ద సిరీస్‌లో మూడు మ్యాచ్‌లు ఓడితే చెప్పుకునే అవకాశం పెద్దగా ఉండదు" అని స్టోక్స్ వాస్తవాన్ని అంగీకరించాడు.

# సచిన్ రికార్డును బద్ధలుకొట్టిన విరాట్ కోహ్లి..



విజయ్ హజారే ట్రోఫీ 2025–26లో టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లి దుమ్ము రేపాడు. బెంగళూరులో వేదికగా ఆంధ్రతో జరిగిన మ్యాచ్‌లో ఢిల్లీ తరఫున బరిలోకి దిగిన కోహ్లి.. అద్భుత సెంచరీ చేశాడు. ఈ శతకంతో లిస్ట్–ఏ వన్డేల్లో అత్యంత వేగంగా 16,000 పరుగులు చేసిన క్రికెటర్‌గా నిలిచాడు. దీంతో ఇప్పటివరకు మాస్టర్ బ్లాస్టర్ సచిన్ తెందూల్కర్ పేరిట ఉన్న రికార్డును బద్దలుకొట్టాడు. కాగా, దాదాపు 15 ఏళ్ల తర్వాత విజయ్ హజారే ట్రోఫీలో ఆడుతున్నాడు విరాట్ కోహ్లి. దేశవాళీ క్రికెట్ టోర్నమెంట్ విజయ్ హజారే ట్రోఫీ 2025–26లో టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లి ఆడుతున్నాడు. ఢిల్లీ తరఫున ప్రాతినిధ్యం వహిస్తున్న కింగ్ కోహ్లీ.. బెంగళూరు వేదికగా బుధవారం (డిసెంబర్ 24) ఆంధ్ర జట్టుతో జరిగిన మ్యాచ్‌లో అద్భుత ప్రదర్శన చేశాడు. దాదాపు 130 స్ట్రైక్ రేట్‌తో 83 బంతుల్లో సూపర్ సెంచరీ (101 బంతుల్లో 131 పరుగులు) నమోదు చేశాడు. ఈ శకత ప్రదర్శనతో సరికొత్త రికార్డు క్రియేట్ చేశాడు విరాట్ కోహ్లి. దీంతో ఇప్పటివరకు మాస్టర్ బ్లాస్టర్ సచిన్ తెందూల్కర్ పేరిట ఉన్న రికార్డును బద్ధలుకొట్టాడు. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన ఆంధ్ర జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 298 పరుగులు చేసింది. రిక్కీ బూయ్ (122) సెంచరీతో అదరగొట్టాడు. ఓపెనర్లతో సహా మిగతా బ్యాటర్లు ఫర్వాలేదనిపించారు. అయితే ఢిల్లీ బౌలర్లలో సమర్జీత్ సింగ్ ఒక్కడే ఐదు వికెట్లు తీయడం గమానార్హం. ఇక ప్రిన్స్ యాదవ్ 3 వికెట్లు పడగొట్టాడు. ఆంధ్ర నిర్దేశించిన భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన ఢిల్లీ.. ఆరంభంలోనే తడబడింది. ఓపెనర్ అర్పిత్ రానా డకౌట్ అయ్యాడు. అనంతరం బరిలోకి దిగిన విరాట్ కోహ్లీ.. మరో ఓపెనర్ ప్రియాన్ష్ ఆర్యతో కలిసి ఇన్నింగ్స్ చక్కదిద్దాడు. 114 పరుగుల వద్ద ప్రియాన్ష్ (74) పెలివియన్ చేరడంతో.. మ్యాచ్‌ను తన కంట్రోల్‌కి తీసుకున్నాడు విరాట్ కోహ్లి. అనతరం విజృంభించాడు కింగ్ కోహ్లి. ధనాధన్ ఇన్నింగ్స్‌లో ఢిల్లీని విజయ తీరాలకు చేర్చాడు. అయితే ఈ సూపర్ సెంచరీతో అరుదైన రికార్డు సొంతం చేసుకున్నాడు విరాట్. లిస్టు–ఏ వన్డే క్రికెట్‌లో అత్యంత వేగంగా 16,000 పరుగులు చేసిన క్రికెటర్‌గా రికార్డు నెలకొల్పాడు. కోహ్లి కేవలం 330 ఇన్నింగ్స్‌ల్లో ఈ మైలురాయిని అందుకోవడం విశేషం. గతంలో ఈ రికార్డ్ "గాడ్ ఆఫ్ క్రికెట్" సచిన్ తెందూల్కర్ పేరిట ఉండే. సచిన్ 391 ఇన్నింగ్స్‌లో 16 వేల పరుగుల మార్క్‌ను అందుకున్నాడు. కాగా, దాదాపు 15 ఏళ్ల తర్వాత మళ్లీ విజయ్ హజారే ట్రోఫీ ఆడుతున్న కోహ్లి ఈ రికార్డ్ సృష్టించాడు. కాగా, ఈ మ్యాచ్‌లో చేసిన సెంచరీ లిస్ట్–ఏ క్రికెట్‌లో 58వ శతకం కావడం గమనార్హం.గతంలో కూడా విజయ్ హజారే ట్రోఫీలో కోహ్లి పేరిట మంచి రికార్డు ఉంది. విరాట్ 13 మ్యాచుల్లో 68 సగటుతో 819 పరుగులు చేశాడు. ఇందులో 4 సెంచరీలు, 3 అర్ధ సెంచరీలు ఉన్నాయి. కాగా, న్యూజిలాండ్‌తో జరగబోయే వన్డే సిరీస్‌కు ముందు కింగ్ కోహ్లి ఇలా ఫామ్‌లోకి రావడం టీమిండియాకు మంచిపరిణామమే.

# 'బూమ్రా, పంత్ నాకు సారీ చెప్పారు'..



ఇటీవల కోల్‌కతా వేదికగా దక్షిణాఫ్రికాతో జరిగిన టెస్టులో బుమ్రా, పంత్ తనపై చేసిన వ్యాఖ్యలపై దక్షిణాఫ్రికా కెప్టెన్ తెంబ బవుమా స్పందించాడు. బుమ్రా, పంత్ అప్పుడే క్షమాపణ చెప్పారని తెలిపాడు. అయితే అలాంటి మాటలు తనకు మరింత మోటివేషన్ ఇస్తాయని వెల్లడించాడు. మైదానంలో జరిగిన సంఘటనలను అక్కడే వదిలేస్తామని.. కానీ ప్రత్యర్థి జట్టు సభ్యులు చేసిన కామెంట్లు మర్చిపోలేమని పేర్కొన్నాడు. ఈ వివాదం తర్వాత బుమ్రా తీరుపై అభిమానులు విమర్శలు గుప్పించిన సంగతి తెలిసిందే. ఇటీవల దక్షిణాఫ్రికా ఇండియా పర్యటనకు వచ్చిన విషయం తెలిసిందే. అందులో భాగంగా కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ వేదికగా భారత్, సౌతాఫ్రికా తొలి టెస్టు ఆడాయి. ఈ మ్యాచ్‌లో సౌతాఫ్రికా 30 పరుగుల తేడాతో విజయం సాధించింది. అయితే ఈ మ్యాచ్‌లో ప్రోటీస్ కెప్టెన్ తెంబ బావుమా.. టీమిండియా ప్లేయర్లు జస్‌ప్రీత్ బూమ్రా, రిషభ్ పంత్ వివాదం చర్చనీయాంశమైంది. దీనిపై క్రికెట్ అభిమానులు బూమ్రాపై విమర్శలు గుప్పించారు. తాజాగా ఈ విషయంపై స్పందించాడు తెంబ బవుమా. బుమ్రా, పంత్ తనకు క్షమాపణ చెప్పారని తెలిపాడు. కోల్‌కతా టెస్టులో బూమ్రా, పంత్ తన గురించి చేసిన వ్యాఖ్యల గురించి బవుమా క్లారిటీ ఇచ్చాడు. తనపై చేసిన కామెంట్ల విషయంలో బూమ్రా, పంత్ తనకు క్షమాపణ తెలిపారని చెప్పాడు. వాళ్లు సారీ చెప్పినప్పుడు.. ఎందుకు చెబుతున్నారో అర్థం కాలేదన్నాడు. అనంతరం ఈ విషయం తన మీడియా మేనేజర్‌తో మాట్లాడితేనే తెలిసిందని చెప్పాడు. అయితే గ్రౌండ్‌లో జరిగిన సంఘటనలను అక్కడే వదిలేస్తామని.. కానీ మైదానంలో ప్రత్యర్థి ప్లేయర్లు అన్న మాటలను మర్చిపోలేమని బవుమా అన్నాడు. అలాగని ఆ ప్లేయర్లపై ద్వేషం పెంచుకోలేమని చెప్పాడు. అలాంటి మాటలు మరింత మోటివేషన్ లాగా పనిచేస్తాయని చెప్పాడు. కాగా, ఈ టెస్ట్ సిరీస్‌లో 2–0 తేడాతో భారత్‌ను వైట్‌వాష్ చేసింది దక్షిణాఫ్రికా. దక్షిణాఫ్రికా తొలి ఇన్నింగ్స్‌లో బుమ్రా 13 ఓవర్లో ఆఖరి బంతిని బవుమాకు వేశాడు. షాట్ ఆడే క్రమంలో బాల్ బవుమా ప్యాడ్‌కు తగిలింది. దీంతో బౌలర్‌తో పాటు టీమిండియా ఫీల్డర్లు కూడా ఎల్బీడబ్ల్యూకు అప్పీల్ చేశారు. అంపైర్ మాత్రం అవుట్ ఇవ్వడానికి నిరాకరించాడు. దీంతో డీఆర్ఎస్ తీసుకునే విషయంలో బుమ్రా, వికెట్ కీపర్ పంత్ చర్చించుకున్నారు. అయితే బంతి బవుమా ప్యాడ్స్‌కు ఎత్తుగా తగిలిందని పంత్ చెప్పాడు. అందుకు బుమ్రా స్పందిస్తూ 'బౌనా భీ హై' అని అన్నాడు. అయితే 'బౌనా' అంటే మరుగుజ్జు అని అర్థం. బవుమా పొట్టిగా ఉండటంతో బంతి స్టంప్స్‌ను మిస్ అయ్యే అవకాశం ఉందని చెప్పడానికి బుమ్రా ఆ పదం ఉపయోగించాడు. అయితే దీనికి సంబంధించిన వీడియో వైరల్ అవ్వడంతో నెటిజన్లు బుమ్రాపై మండిపడ్డారు.

# రోహిత్ శర్మ సూపర్ సెంచరీ.. గంభీర్‌కు హిట్‌మ్యాన్ ఫ్యాన్స్ వార్నింగ్!



విజయ్ హజారే ట్రోఫీ స్టార్ ప్లేయర్లతో కళ సంతరించుకుంది. సూదీర్ఘ కాలం తర్వాత రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ విజయ్ హజారే ట్రోఫీలో ఆడుతున్నారు. అయితే జైపూర్‌లో సిక్కింతో జరిగిన మ్యాచ్‌లో.. ముంబై తరఫున బరిలోకి దిగిన రోహిత్ శర్మ అద్భుత ప్రదర్శన చేశాడు. సూపర్ సెంచరీ బాది జట్టును విజయ తీరాలకు చేర్చాడు. అయితే ఈ మ్యాచ్ సందర్భంగా ఓ ఆసక్తికరమైన సన్నివేశం జరిగింది. రోహిత్ ఆటనూ చూపిస్తూ.. టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌కు వార్నింగ్ ఇచ్చారు హిట్‌మ్యాన్ అభిమానులు. ఇంతకుముందు విజయ్ హజారే ట్రోఫీ అంతగా పట్టించునే వారు కాదు. క్రికెట్ అభిమానులు కూడా అంత ఆసక్తి చూపించకపోయేవాళ్లు. కానీ ఈసారి అలా కాదు. టీమిండియా ప్లేయర్లు కనీసం రెండు డొమెస్టిక్ మ్యాచ్‌లు ఆడాలని బీసీసీఐ కండిషన్ పెట్టిన నేపథ్యంలో.. ప్రస్తుతం జరుగుతున్న విజయ్ హజారే ట్రోఫీ 2026 స్టార్ల కళ సంతరించుకుంది. స్టార్ ప్లేయర్లు విరాట్ కోహ్లి ఢిల్లీకి.. రోహిత్ శర్మ ముంబై జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ముఖ్యంగా జైపూర్ వేదికగా సిక్కింతో జరిగిన మ్యాచ్‌లో రోహిత్ శర్మ చెలరేగిపోయాడు. 94 బంతుల్లో 155 పరుగులు బాదాడు. దీంతో 8 వికెట్ల తేడాతో సిక్కింపై ముంబై విజయం సాధించింది. అయితే ఈ మ్యాచ్‌లో ఆసక్తికరమైన ఘటన జరిగింది. దాదాపు 8 ఏళ్ల తర్వాత విజయ్ హజారే ట్రోఫీలో రోహిత్ శర్మ ఆడుతున్నాడు. ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న అభిమానులకు రోహిత్ బుధవారం (డిసెంబర్ 24) ఐఫీస్ట్ ఇచ్చాడు. 9 సిక్సులు, 18 ఫోర్లతో ధనాధనా ఇన్నింగ్స్ ఆడాడు. గ్రౌండ్‌లో కేవలం 7 వేల మందికి మాత్రమే అనుమతి ఇచ్చారు. కానీ తన అభిమాన క్రికెటర్‌ను చూడటానికి దాదాపు 10 వేలకు పైగా ప్రేక్షకులు తరలివచ్చారు. అభిమానుల అటెన్షన్ అంతా రోహిత్‌పైనే ఉంది. హిట్‌మ్యాన్ ఆడిన ప్రతి బంతికి ఉత్సాహంగా చీర్ చేశారు ప్రేక్షుకులు. అయితే ఇలాంటి సమయంలో సాధారణంగా అందరూ రోహిత్.. రోహిత్ అని అరుస్తారు అనుకుంటాం. కానీ జైపూర్ ప్రేక్షకులు మాత్రం దీనికి భిన్నంగా చేశారు. డైరెక్ట్‌గా టీమిండియా హెడ్‌కోచ్ గౌతమ్ గంభీర్‌కే ఎసరు పెట్టారు. "గంభీర్.. చూస్తున్నవా రోహిత్ శర్మ స్టార్‌డమ్" అని గ్రౌండ్‌ను హోరెత్తించారు హిట్‌మ్యాన్ అభిమానులు. అయితే గంభీర్, రోహిత్ మధ్య వివాదం ఉందని వార్తలు వస్తున్న నేపథ్యంలో ఈ ఘటన చోటు చేసుకోవడం గమనార్హం. కాగా, ఈ ఏడాది ప్రారంభంలో ఆస్ట్రేలియా పర్యటన సందర్భంగా భారత కెప్టెన్ రోహిత్ శర్మ, టీమిండియా ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్‌ల మధ్య వివాదం రేగిందనే వార్తలు వచ్చాయి. ఆ తర్వాత కొంత కాలం దీని గురించి క్రికెట్ వర్గాల్లో విపరీతమైన చర్చ జరిగింది. దీనిపై అప్పట్లోనే క్లారిటీ ఇచ్చారు బీసీసీఐ వైస్ ప్రెసిడెంట్ రాజీవ్ శుక్లా. రోహిత్, గంభీర్ మధ్య వివాదం.. అసత్య ప్రచారమని కొట్టి పారేశారు. టీమిండియాలో ఎలాంటి సమస్యలు లేవని స్పష్టం చేశారు. సిడ్నీ టెస్టు నుంచి రోహిత్‌ను బలవంతంగా పక్కన కూర్చోబెట్టారనే వాదనను శుక్లా అర్ధరహితం అని కొట్టిపారేశారు.




# ‘మైసా’ ఫస్ట్ గ్లింప్స్..




నేషనల్ క్రష్ రష్మిక మందానా మరోసారి నాయికా ప్రధాన చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రానుంది. ‘ది గర్ల్‌ఫ్రెండ్’ తర్వాత ఆమె లీడ్ రోల్‌లో తెరకెక్కుతున్న తాజా చిత్రం ‘మైసా’. తాజాగా విడుదలైన ఈ సినిమా గ్లింప్స్ సోషల్ మీడియాలో సంచలనం సృష్టిస్తోంది. గిరిజన తిరుగుబాటు యువతిగా, ప్రతీకార భావంతో నిండిన పాత్రలో రష్మిక కనిపించిన తీరు ఆకట్టుకుంటోంది. వాయిస్ ఓవర్‌లో వినిపించే తీవ్ర భావోద్వేగ డైలాగులు, పవర్‌ఫుల్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ సినిమాపై ఆసక్తిని పెంచాయి. నేషనల్ క్రష్‌గా గుర్తింపు తెచ్చుకున్న రష్మిక మందానా ప్రస్తుతం లేడీ ఓరియెంటెడ్ చిత్రాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారింది. వాణిజ్యపరమైన సినిమాలతో పాటు, కథానాయికకు ప్రాధాన్యం ఉన్న కథలను ఎంచుకుంటూ తన కెరీర్‌ను కొత్త దిశలో తీసుకెళ్తోంది. ఈ ఏడాది బాక్సాఫీస్ వద్ద రష్మిక హవా ఏ స్థాయిలో ఉందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఆమె నటించిన ‘ఛావా’, ‘థామా’, ‘కుబేర’, ‘ది గర్ల్‌ఫ్రెండ్’ వంటి చిత్రాలు వందల కోట్ల వసూళ్లతో సంచలనాలు సృష్టించాయి. ముఖ్యంగా ‘ది గర్ల్‌ఫ్రెండ్’లో అమాయకమైన యువతిగా ఆమె చూపించిన నటనకు ప్రశంసలు దక్కాయి. ఇప్పుడు అదే రష్మిక, పూర్తిగా భిన్నమైన అవతారంతో ప్రేక్షకుల ముందుకు రావడానికి సిద్ధమవుతోంది. ‘ది గర్ల్‌ఫ్రెండ్’ తర్వాత రష్మిక ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న తాజా చిత్రం ‘మైసా’. నూతన దర్శకుడు రవీంద్ర పుల్లె ఈ చిత్రంతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. తాజాగా ఈ సినిమా నుంచి విడుదలైన ఫస్ట్ గ్లింప్స్ సోషల్ మీడియాలో సంచలనం సృష్టిస్తోంది. గ్లింప్స్ ఆరంభంలో వినిపించే వాయిస్ ఓవర్ ప్రేక్షకులను వెంటనే కథలోకి లాగేస్తోంది. “నా బిడ్డ ఊపిరి మోయలేక అగ్గే బూడిదైందొ నా బిడ్డను సంపలేక ఆఖరికి సావే సచ్చిపోయింది” అనే డైలాగులు పాత్రలోని వేదన, కోపాన్ని తీవ్రంగా ప్రతిబింబిస్తున్నాయి. ఈ సంభాషణలతోనే ‘మైసా’ ఓ సాధారణ సినిమా కాదని స్పష్టమవుతోంది. ఈ గ్లింప్స్‌లో రష్మిక కనిపించిన లుక్ ఆమె కెరీర్‌లోనే కొత్త అధ్యాయంగా చెప్పుకోవాలి. ఒళ్లంతా రక్తపు మరకలు, తెగిపోయిన చేతి బేడీలు, చేతిలో గన్, కళ్లలో మండుతున్న కోపం... ఒక గిరిజన తిరుగుబాటు యువతిగా ఆమె ప్రెజెన్స్ ప్రేక్షకులను ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ఇప్పటివరకు రొమాంటిక్, ఫీల్ గుడ్, కమర్షియల్ పాత్రలతో అభిమానులను మెప్పించిన రష్మిక, ఈసారి పూర్తిగా రెబల్ మోడ్‌లోకి మారిపోయింది. ప్రతీకారం తీర్చుకునే శక్తివంతమైన మహిళగా ఆమె పాత్రను దర్శకుడు ఆవిష్కరించిన తీరు గ్లింప్స్‌లోనే స్పష్టంగా కనిపిస్తోంది. గ్లింప్స్‌లో వినిపించే డైలాగులు, పాత్రకు ఇచ్చిన టోన్ మరింత గంభీరతను తెచ్చాయి. సంగీత దర్శకుడు జేక్స్ బిజోయ్ అందించిన పవర్‌ఫుల్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ ప్రతి ఫ్రేమ్‌కు ప్రాణం పోస్తోంది. యాక్షన్ సీక్వెన్స్‌లు, విజువల్ టోన్ చూసినవారికి ‘మైసా’ ఒక ఇంటెన్స్ యాక్షన్ డ్రామా అన్న భావన కలుగుతోంది. ‘మైసా’ అనే పదానికి “అమ్మ” అనే అర్థం ఉండటం గమనార్హం. గోండు గిరిజన తెగల నేపథ్యంతో తెరకెక్కుతున్న ఈ చిత్రం అన్యాయానికి ఎదురు నిలిచే ఓ సహజ నాయకురాలి కథను చెబుతుందని సమాచారం.అన్‌ఫార్ములా ఫిలిమ్స్ పతాకంపై అజయ్, అనిల్ సయ్యపురెడ్డి భారీ బడ్జెట్‌తో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. రష్మికతో పాటు, ‘పుష్ప 2’లో విలన్ పాత్రతో గుర్తింపు తెచ్చుకున్న తారక్ పొన్నప్ప కీలక పాత్రలో నటిస్తున్నారు. ప్రస్తుతం షూటింగ్ శరవేగంగా జరుగుతుండగా, పాన్ ఇండియా స్థాయిలో పలు భాషల్లో విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. 2026లో ప్రేక్షకుల ముందుకు రానున్న ‘మైసా’ ఫస్ట్ గ్లింప్స్‌తోనే భారీ అంచనాలు ఏర్పడ్డాయి. రష్మిక కెరీర్‌లోనే అత్యంత ఫెరోషియస్, ఇంటెన్స్ పాత్రగా ఈ సినిమా నిలవనుందని సినీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.



# ‘శంబాల’తో నా కెరీర్ టర్న్ అవుతుందన్న నమ్మకముంది




యువ నటుడు ఆది సాయికుమార్ కథానాయకుడిగా నటించిన ‘శంబాల’ చిత్రం క్రిస్మస్ సందర్భంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ప్రముఖ నటుడు సాయి కుమార్ కుమారుడైన ఆది, ‘ప్రేమ కావాలి’ సినిమాతో కెరీర్‌ను ప్రారంభించి యువ నటుడిగా మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. తాజాగా విడుదలైన ‘శంబాల’ టీజర్, ట్రైలర్‌లు ప్రేక్షకుల్లో ఆసక్తిని పెంచాయి. పురాణాల నేపథ్యాన్ని సైన్స్‌తో మేళవించిన కథ ఈ చిత్రానికి ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. ఈ సినిమాలో ఆది జియాలజిస్ట్ పాత్రలో కనిపించనున్నాడు. కంటెంట్ ఆధారిత సినిమాలను ఆదరిస్తున్న ప్రేక్షకులు ‘శంబాల’పై ఆశలు పెట్టుకున్నారు. ప్రముఖ నటుడు, డబ్బింగ్ ఆర్టిస్ట్ సాయికుమార్ తనయుడిగా సినీ నేపథ్యం ఉన్నప్పటికీ స్వయంకృషితో కెరీర్‌ను నిర్మించుకుని తెలుగు చిత్ర పరిశ్రమలో తనదైన గుర్తింపును సంపాదించుకున్నాడు యువ నటుడు ఆది సాయికుమార్. 2011లో కె. విజయభాస్కర్ దర్శకత్వంలో తెరకెక్కిన ‘ప్రేమ కావాలి’ సినిమాతో హీరోగా వెండితెరకు పరిచయమైన ఆది, తొలి సినిమాతోనే విమర్శకుల ప్రశంసలు అందుకున్నాడు. ఈ చిత్రంతో యువతలో మంచి గుర్తింపు తెచ్చుకున్న అతడు అదే ఏడాది దక్షిణాది ఫిలింఫేర్ అవార్డుల్లో ఉత్తమ నూతన నటుడిగా పురస్కారం అందుకోవడం విశేషం. అనంతరం ‘లవ్‌లీ’ వంటి చిత్రాలతో తన నటనా ప్రతిభను మరింత మెరుగుపరుచుకుంటూ ఎత్తుపల్లాల ప్రయాణంలోనూ ఇండస్ట్రీలో నిలదొక్కుకున్నాడు. తొలి రెండు చిత్రాల్లో విజయాలు అందుకుని ప్రేక్షకుల్ని మెప్పించిన ఆది ఆ తర్వాత సుమారు 20కి పైగా సినిమాల్లో నటించినా ఒక్కటి కూడా సరైన ఫలితం ఇవ్వకపోయినా నిరాశ చెందకుండా సినిమాలు చేస్తూనే ఉన్నాడు. ఇప్పుడు ఆది సాయికుమార్ కథానాయకుడిగా నటించిన తాజా చిత్రం ‘ శంబాల ’ క్రిస్మస్ కానుకగా ప్రేక్షకుల ముందుకు రానుంది. స్టార్ హీరోలు లేకపోయినా కంటెంట్ ఆధారిత సినిమాలపై ఆసక్తి చూపే ప్రేక్షకుల దృష్టిని ఈ సినిమా ఆకర్షిస్తోంది. ఇప్పటికే విడుదలైన పోస్టర్లు, టీజర్, ట్రైలర్‌లు సోషల్ మీడియాలో మంచి స్పందన రాబట్టాయి. ముఖ్యంగా పురాణాల నేపథ్యాన్ని సైన్స్‌తో మేళవించిన కాన్సెప్ట్ ఆసక్తికరంగా ఉందని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ‘కల్కి 2898 ఎ.డి’ విడుదల తర్వాత ‘శంబాల’ అనే పదానికి వచ్చిన ప్రాచుర్యం కూడా ఈ సినిమాకు అదనపు ఆకర్షణగా మారింది. ఈ సినిమా ప్రచారంలో భాగంగా ఆది ఇటీవల హైదరాబాద్‌లో విలేకర్లతో ముచ్చటించాడు. తొలిసారి కథ విన్నప్పుడే ‘శంబాల’ అనే పేరు తనను ఆకట్టుకుందని ఆయన చెప్పాడు. పురాణాల్లో ప్రస్తావన ఉన్న శంబాల అనే పవిత్ర ప్రదేశం చుట్టూ సాగే కథ కావడం వల్ల ఈ ప్రాజెక్ట్‌ను చేయాలని బలంగా అనిపించిందని వివరించాడు. ప్రస్తుతం ప్రేక్షకులు కొత్త అనుభూతిని కోరుకుంటున్నారని, అలాంటి అంచనాలకు తగ్గట్టుగా ఈ సినిమా రూపొందిందని పేర్కొన్నాడు. ‘శంబాల’లో తాను జియాలజిస్ట్ పాత్రలో కనిపించనున్నట్లు ఆది వెల్లడించాడు. ఒక గ్రామంలో పడిన ఉల్కపై పరిశోధన కోసం జియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా నుంచి శంబాలకు వెళ్లే పాత్ర తనదని, ఆ తర్వాత జరిగే సంఘటనలే కథలో ప్రధాన మలుపులని చెప్పాడు. 1980ల కాలం నేపథ్యంలో కథ సాగుతుండటంతో లుక్, కాస్ట్యూమ్స్, ప్రొడక్షన్ డిజైన్‌పై ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారని వివరించాడు. విజువల్ ఎఫెక్ట్స్ కూడా సినిమాకు ప్రధాన బలమని పేర్కొన్నాడు. నమ్మకాలు, సైన్స్ మధ్య సాగే కథపై స్పందిస్తూ, తనకు సంప్రదాయ నమ్మకాలు ఉన్నప్పటికీ మూఢనమ్మకాలపై విశ్వాసం లేదని ఆది చెప్పాడు. విజ్ఞానాన్ని బలంగా నమ్ముతానని, అయితే ఈ సినిమాలో వాటిని మించిన అంశాలు కూడా ఉంటాయని సూచించాడు. షూటింగ్ సమయంలో ఎక్కువ భాగం రాత్రి వేళల్లో జరగడంతో సవాళ్లు ఎదురయ్యాయని, అయినప్పటికీ నిర్మాతలు తన మార్కెట్ స్థాయిని మించి ఖర్చు పెట్టి సినిమాను తీర్చిదిద్దారని తెలిపారు. తన 14 ఏళ్ల సినీ ప్రయాణాన్ని గుర్తు చేసుకుంటూ, ఆటుపోట్ల మధ్య కొనసాగడం సంతృప్తినిస్తోందని ఆది చెప్పాడు. ఒక్క సినిమా జీవితాన్ని మార్చేస్తుందన్న నమ్మకమే తనను ముందుకు నడిపిస్తోందని అన్నారు. కుటుంబం మొత్తం ప్రచారంలో భాగం కావడంపై ఆనందం వ్యక్తం చేస్తూ, ‘శంబాల’ విషయంలో అన్నీ కలిసి వస్తున్నాయనే భావన తనకు ఉందని తెలిపారు. ప్రేక్షకులు సినిమాను ఆదరిస్తే అదే తమకు పెద్ద విజయమని అన్నారు.

# వేణుస్వామి పూజల వల్ల ఏమీ కాలేదు..



టాలీవుడ్ సీనియర్ నటి ప్రగతి ఇటీవల టర్కీలో జరిగిన ఏషియన్ ఛాంపియన్‌షిప్ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో ఒక బంగారు, మూడు రజత పతకాలు సాధించి దేశానికి గర్వకారణంగా నిలిచారు. అయితే ఈ విజయం వెనుక తన పూజల ప్రభావం ఉందని జ్యోతిష్యుడు వేణుస్వామి చేసిన వ్యాఖ్యలు వివాదంగా మారాయి. ఈ విషయంపై స్పందించిన ప్రగతి, పూజలు చేయించుకున్న విషయం నిజమేనని కానీ, తన మెడల్స్ వెనుక అసలైన కారణం కష్టపడి చేసిన సాధన మాత్రమేనని స్పష్టం చేశారు. అప్పటి పూజల ఫోటోలు ఇప్పుడు వైరల్ చేయడాన్ని ఆమె తప్పుబట్టారు. నెటిజన్లు ప్రగతికి మద్దతుగా నిలుస్తున్నారు. టాలీవుడ్‌లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న సీనియర్ నటి ప్రగతి , కెరీర్ ఆరంభం నుంచే విభిన్న పాత్రలతో ప్రేక్షకులకు దగ్గరయ్యారు. ముఖ్యంగా తల్లి, అత్త, కుటుంబ పాత్రల్లో సహజ నటనతో ఆమెకు ప్రత్యేక అభిమాన వర్గం ఏర్పడింది. కాలం మారుతున్న కొద్దీ అవకాశాలు తగ్గినా, తనలోని ఆత్మవిశ్వాసాన్ని మాత్రం ఎప్పుడూ కోల్పోని నటి ప్రగతి, నటనతో పాటు వ్యక్తిగత జీవితంలోనూ కొత్త మార్గాలను ఎంచుకుంటూ ముందుకు సాగుతున్నారు. వయస్సు అడ్డంకి కాదని నిరూపిస్తూ, ఇటీవల ఆమె చేసిన ప్రయాణం ఇప్పుడు అందరికీ ప్రేరణగా మారింది. నటనతో పాటు క్రీడలపై ఉన్న ఆసక్తిని నిజమైన సాధనగా మార్చుకున్న ప్రగతి, ఇటీవల టర్కీలో నిర్వహించిన ఏషియన్ ఛాంపియన్‌షిప్ పవర్ లిఫ్టింగ్ టోర్నమెంట్‌లో పాల్గొన్నారు. ఈ అంతర్జాతీయ పోటీల్లో ఆమె ఒక బంగారు పతకం, మూడు రజత పతకాలు సాధించి దేశానికి గర్వకారణంగా నిలిచారు. మొత్తంగా నాలుగు మెడల్స్ గెలుచుకోవడం ద్వారా, ఒకప్పుడు తన వయస్సు గురించి, ఫిట్‌నెస్ గురించి విమర్శలు చేసిన వారికి తన ప్రతిభతో సమాధానం చెప్పారు. రాత్రింబవళ్లు జిమ్‌లో శ్రమించి, క్రమశిక్షణతో సాధన చేసిన ఫలితమే ఈ విజయం అని ప్రగతి సన్నిహితులు చెబుతున్నారు. అయితే ఈ ఘన విజయం చుట్టూ ఇప్పుడు ఒక అనూహ్యమైన వివాదం చోటుచేసుకుంది. ప్రముఖ జ్యోతిష్యుడు వేణుస్వామి , ప్రగతి సాధించిన మెడల్స్ వెనుక తన పూజల ప్రభావం ఉందని వ్యాఖ్యానించడం సోషల్ మీడియాలో చర్చకు దారితీసింది. ప్రగతి తన కెరీర్ బాగుండాలని, రెజ్లింగ్‌లో ఎదగాలని తన వద్ద పూజలు చేయించుకుందని, ఆ పూజల ఫలితంగానే ఆమెకు ఈ నాలుగు మెడల్స్ వచ్చాయని వేణుస్వామి చేసిన వ్యాఖ్యల వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. ఈ వ్యాఖ్యలపై తాజాగా ప్రగతి స్పందిస్తూ గట్టి కౌంటర్ ఇచ్చారు. వేణుస్వామి వద్ద పూజలు చేయించుకున్న విషయం నిజమేనని, అయితే అది సుమారు రెండున్నరేళ్ల క్రితం తాను మానసికంగా చాలా కష్టమైన దశలో ఉన్నప్పుడు జరిగిందని వివరించారు. స్నేహితుల సూచనతోనే అప్పుడు అక్కడికి వెళ్లానని, మన టైమ్ బాగోలేనప్పుడు ఇలాంటి వాటిని నమ్మడం సహజమని అన్నారు. కానీ ఆ పూజల వల్ల తన జీవితంలో గానీ, క్రీడల్లో గానీ ఎలాంటి ప్రత్యక్ష ఫలితం కనిపించలేదని స్పష్టంగా చెప్పారు. అప్పుడెప్పుడో జరిగిన పూజలకు సంబంధించిన ఫోటోలు, వీడియోలను ఇప్పుడు బయటపెట్టి, తన విజయం మొత్తానికి తానే కారణమన్నట్లు వేణుస్వామి చెప్పుకోవడాన్ని ప్రగతి తప్పుబట్టారు. తన మెడల్స్ వెనుక ఉన్న అసలైన కారణం కష్టపడటం, క్రమశిక్షణ, నిరంతర సాధన మాత్రమేనని ఆమె చెప్పుకొచ్చారు. తన విజయాన్ని వేణుస్వామి ఖాతాలో వేసుకోవడాన్ని ఆయన సంస్కారానికే వదిలేస్తున్నానని వ్యాఖ్యానించడం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. ప్రగతి వ్యాఖ్యలపై నెటిజన్లు పెద్ద ఎత్తున ఆమెకు మద్దతుగా నిలుస్తున్నారు. జిమ్‌లో చెమట చిందించి, శారీరకంగా, మానసికంగా పోరాడి సాధించిన విజయంలో జ్యోతిష్యాన్ని కలపడం సరికాదని చాలామంది అభిప్రాయపడుతున్నారు. ఒక రకంగా ఇది వేణుస్వామికి ప్రగతి ఇచ్చిన స్ట్రాంగ్ కౌంటర్‌గా టాలీవుడ్ వర్గాల్లో చర్చ నడుస్తోంది. నటిగా మాత్రమే కాదు, వ్యక్తిగత పోరాటంలోనూ ధైర్యంగా నిలిచిన ప్రగతి ఇప్పుడు అనేక మందికి స్ఫూర్తిగా మారారు.

# ఢిల్లీలో ‘పెద్ది’ షూటింగ్ సందడి..



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటిస్తున్న లేటెస్ట్ మూవీ ‘పెద్ది’పై అంచనాలు రోజురోజుకు పెరుగుతున్నాయి. మైత్రి మూవీ మేకర్స్ నిర్మాణంలో బుచ్చిబాబు సానా దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రం ప్రస్తుతం ఢిల్లీలో షూటింగ్ జరుపుకుంటోంది. అరుణ్ జైట్లీ స్టేడియం, తెలంగాణ భవన్, ఇండియా గేట్ వంటి కీలక ప్రాంతాల్లో సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు. ఈ షెడ్యూల్‌లో భాగంగా రామ్ చరణ్ ప్రైమ్ మినిస్టర్ మ్యూజియం అండ్ లైబ్రరీని సందర్శించిన ఫొటోలు వైరల్ అయ్యాయి. ఇప్పటికే విడుదలైన ‘చికిరి చికిరి’ పాటకు భారీ స్పందన రావడంతో ‘పెద్ది’పై హైప్ మరింత పెరిగింది. మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ పేరు వినగానే అభిమానుల్లో కనిపించే ఉత్సాహం వేరే స్థాయిలో ఉంటుంది. ‘ఆర్ఆర్ఆర్’ వంటి గ్లోబల్ హిట్ తర్వాత ఆయనకు దేశవ్యాప్తంగా క్రేజ్ మరింత పెరిగింది. నార్త్ ఇండియాలో కూడా చరణ్‌కు భారీ అభిమాన వర్గం ఏర్పడటం ఆయన స్టార్‌డమ్‌కు నిదర్శనం. ప్రస్తుతం చరణ్ నటిస్తున్న తాజా చిత్రం ‘పెద్ది’పై మొదటి నుంచే భారీ అంచనాలు నెలకొన్నాయి. దర్శకుడు బుచ్చిబాబు సానా తెరకెక్కిస్తున్న ఈ చిత్రం, కథ, స్కేల్, విజువల్స్ పరంగా చరణ్ కెరీర్‌లో మరో కీలక మైలురాయిగా నిలవనుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఇప్పటికే విడుదలైన టీజర్‌లోని పవర్‌ఫుల్ క్రికెట్ షాట్, అలాగే ‘చికిరి చికిరి’ పాట సినిమాపై హైప్‌ను ఆకాశానికి చేర్చాయి. జాన్వీ కపూర్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో, కన్నడ స్టార్ శివరాజ్ కుమార్‌తో పాటు జగపతి బాబు, దివ్యేందు శర్మ వంటి ప్రముఖ నటులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. మార్చి 27న సినిమా విడుదల కానున్న నేపథ్యంలో, యూనిట్ షూటింగ్‌ను శరవేగంగా పూర్తి చేసే పనిలో ఉంది. ప్రస్తుతం ‘పెద్ది’ చిత్రీకరణ దేశ రాజధాని ఢిల్లీలో జరుగుతుండటం విశేషం. ఈ షెడ్యూల్ కోసం చిత్ర బృందం రాజధానిలో భారీ ఏర్పాట్లు చేసింది. ఢిల్లీలోని అరుణ్ జైట్లీ క్రికెట్ స్టేడియం, ఏపీ భవన్, పార్లమెంట్ పరిసరాలు, ఇండియా గేట్ వంటి ప్రముఖ ప్రాంతాల్లో కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తున్నట్లు సమాచారం. అంతేకాదు, రాష్ట్రపతి భవన్, జామా మసీదు, ఎర్రకోట వంటి చారిత్రక ప్రదేశాల్లోనూ షూటింగ్ జరగడంతో ఈ షెడ్యూల్‌పై ఆసక్తి మరింత పెరిగింది. తాజాగా తెలంగాణ భవన్‌లో కూడా కొన్ని ముఖ్యమైన సన్నివేశాలను చిత్రీకరించారు. మంగళవారం సాయంత్రం అక్కడి క్యాంటీన్‌లో జరిగిన షూటింగ్ సందర్భంగా రామ్ చరణ్ సందడి చేయడం అభిమానులను ఉత్సాహపరిచింది. ఈ షూటింగ్ షెడ్యూల్‌లో భాగంగా రామ్ చరణ్ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్‌తో కలిసి తెలంగాణ భవన్‌కు చేరుకోగా ఆయన్ని చూడాలనే ఉత్సాహంతో అభిమానులు పెద్ద ఎత్తున అక్కడికి తరలివచ్చారు. పరిస్థితిని అదుపులో ఉంచేందుకు పోలీసులు భారీగా మోహరించాల్సి వచ్చింది. అభిమానులతో పాటు అక్కడి పోలీస్ సిబ్బంది కూడా చరణ్‌తో ఫొటోలు దిగేందుకు ఆసక్తి చూపడంతో ఆ దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. మరోవైపు, ఢిల్లీలోని ప్రైమ్ మినిస్టర్ మ్యూజియం అండ్ లైబ్రరీ ఉ ప్రధానమంత్రి సంగ్రహాలయంలో కూడా ‘పెద్ది’ షూటింగ్ జరగనుందని తెలుస్తోంది. ఈ నేపథ్యంలో రామ్ చరణ్ ఆ మ్యూజియం, లైబ్రరీని సందర్శించి అక్కడి అధికారులను కలిసిన ఫొటోలు ఇప్పటికే నెట్టింట చక్కర్లు కొడుతున్నాయి. ప్రధాని కార్యాలయం పరిధిలో షూటింగ్ జరగడం, దేశ రాజధానిలో కీలక ప్రాంతాలను ఎంపిక చేసుకోవడం చూసి, దర్శకుడు బుచ్చిబాబు సానా ఈ సినిమాను చాలా పెద్ద ప్లాన్‌తో తెరకెక్కిస్తున్నాడని అభిమానులు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికే ‘చికిరి చికిరి’ పాట ప్రపంచవ్యాప్తంగా 110 మిలియన్ల వ్యూస్ మార్క్‌ను దాటి గ్లోబల్ ట్రెండింగ్‌లో నిలవడం సినిమాపై ఉన్న అంచనాలకు మరో బలమైన కారణంగా మారింది. ఢిల్లీలో తీస్తున్న భారీ విజువల్స్, స్టార్ కాస్ట్, పాటలకు వస్తున్న స్పందన అన్నీ కలిసి ‘పెద్ది’ రామ్ చరణ్ కెరీర్‌లో మరో భారీ చిత్రంగా నిలవనుందని అభిమానులు నమ్ముతున్నారు.

Owned by Katikala Vara Prasad,Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006. Published by Banka Indira . at D.no. 465 Le out no2. Dodleru Road. Ysr jagananna colony. Krosuru.Guntur AP. 522410. Editor. Katikala Vara Prasad.RNI APTEL/2015/62250. Ph:9849707349 email:kvp6858@gmail.com